



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 6 మే 2025 పేజీలు 8



### భక్తిభావాలు, దైవచింతనలతోనే

# సమాజంలో శాంతి

- ఎస్.బిపల్లిలో వైభవంగా బీరప్ప, కామరాతిదేవి ప్రాణప్రతిష్ట, కళ్యాణోత్సవం
- ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు
- ఆలయ ధర్మకర్త, మాజీ జడ్పిటిసి ఆధ్వర్యంలో అతిథులకు ఘన సత్కారం



కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 05): భక్తిభావాలు, దైవచింతనలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి పరతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాల పెంపుకు కృషిచేయాలని వారు కోరారు. కొత్తూర్ మండలం ఎస్‌బి పల్లి గ్రామంలో బీరప్ప ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆలయ ధర్మకర్త ఎమ్మె సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి ఎమ్మె శ్రీలత దంపతుల ఆధ్వర్యంలో బీరప్ప స్వామి, కామారాతి దేవి ప్రాణ ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నగారకుంట నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా బీరప్ప స్వామి, కామరాతి దేవి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా 2లో




### దేశ ఆర్థికాభివృద్ధికి

# రైతే వెన్నెముక

- నందిగామ కన్హాశాంతివనాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరి, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు
- శాంతివనంలో బయోచార్ కాల్ విధానంను ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరి
- ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు వివరించాల్సిన అవసరముందన్న కేంద్రమంత్రి



వివరాలు మెయిన్ 7లో



### విద్యార్థులు చదువుతోపాటు

## సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొనాలి

### మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 05) : బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టత్మకంగా విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన తెలంగాణ రైసింగ్ వేసవి శిబిరంను ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ శంకర్ సోమవారం ప్రారంభించారు. మిగతా 2లో

# ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక

- అడుగడుగున జననీరాజనం
- సబితమ్మ జన్మదినోత్సవ వేడుకలకు అశేష ప్రజాభారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి
- మహేశ్వరం ఎమ్మెల్యేమాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 05): మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిజన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం అంతటా పండుగ వాతావరణం నెలకొంది. మిగతా 2లో



# ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక





**మొదటిపేజీ తరువాయి...** జనహృదయనేతగా గుర్తింపు పొందిన సబితమ్మకు యావత్తు నియోజకవర్గ ప్రజలందరూ అడుగడుగున అభిమానుల నుంచి ఉత్సాహభరిత స్వాగతం లభించింది. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బి ఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడలో శ్రీ శ్రీ మచ్చ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు అందుకున్నారు. సబితమ్మ అభిమానులు అనంతరం భారీ బైక్ ర్యాలీతో సబితమ్మ సామయాది రెడ్డి గార్డెన్‌కు బయలుదేరగా, మార్గమంతా అభిమానులు పూల వర్షాలతో జననీరాజనం పలికారు. రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం అశేష ప్రజాసాన్నిధ్యంతో కొనసాగింది కొనియాడారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడిన.. నా జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజలు మాసంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు, గుళ్లలో ప్రత్యేక పూజలు, సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసిన శుభాకాంక్షలు అన్ని ఇవన్నీ నాకు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. నా జీవితాంతం మీరు చూపిన ప్రేమకు రుణపడి ఉంటాను అంటూ ఉద్వేగభరితంగా సబితమ్మ స్పందించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల యువకిశోరం కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులు రంగారెడ్డి జిల్లా లోని నియోజకవర్గ యావత్ ప్రజలందరూ పాల్గొన్నారు. తరలివచ్చిన జనం కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేసి, వారికి ఆతిథ్యం అందించడంలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించారు.

## అభివృద్ధి పనుల గురించి కమిషనర్ సరస్వతికి వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 05):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అభివృద్ధి పనుల ఆలస్యం గురించి బిజెపి నూతన అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బడంగ్ పేట్ లోని కొన్ని డివిజన్లో మాత్రమే పనులు జరుగు తున్నాయి, కొన్ని డివిజన్లో ఆలస్యం జరుగుతున్నాయి కొన్ని టెండర్ అయినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదు. కొన్ని టెండర్ పూర్తి అయిన పనులు చేయట్లేదు సదరు కాంట్రాక్టర్లతో చర్చించినప్పుడు అధికారులు పేపర్ వరకు చేయట్లేదు అని చెబుతున్నారని పేర్కొన్నారు. గతంలో చేసుకున్న తీర్మానాలు కొన్ని ఇప్పటివరకు టెండర్ ప్రాసెస్ కాలేదు,దీనిపైన కమిషనర్ త్వరలో చర్యలు తీసుకొని తొందరగా అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లకు చేయించాలని వినతిపత్రం అందజేయడం జరిగిందిని తెలిపారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని డివిజన్లో అన్ని కాలనీలో అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేసినట్లు బీజేపీ అధ్యక్షుడు రాముడి వీర కర్ణ రెడ్డి అన్నారు.

## బడంగ్ పేట్ 26వ డివిజన్లో ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ ఆపాలి

### ★26వ డివిజన్ బృందావన్ కాలనీలో

### అక్రమాలకు అవధులు లేవు...బోయపల్లి రాఘవేందర్ రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 05):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ బృందావన్ కాలనీ అల్మాస్గూడ గుర్రం గూడ మాస్టర్ ప్లాన్ రోడ్డుకి గ్రామపంచాయతీ పర్మిషన్ తోటి జి ప్లస్ టు ఇల్లీగల్ కన్స్ట్రక్షన్ చేస్తున్నారని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతి పత్రంలో తెలిపారు. 2006 నుంచి 2011 గ్రామపంచాయతీ ఆ తర్వాత నగర పంచాయతీ తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చిందని అయినా ఇంకా గ్రామపంచాయతీ పర్మిషన్తో కన్స్ట్రక్షన్స్ ఎలా చేస్తారని ఎలాంటి డోర్ నెంబర్ కూడా ఇవ్వవద్దని మనవి చేశారు. మునిసిపల్ కార్పొరేషన్ వారు టౌన్ ప్లానింగ్ కమిషనర్ స్పెషల్ ఆఫీసర్లు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసిన యూనియన్ నాయకులు




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే05) : ఆమనగల్లు పట్టణానికి చెందిన పెయింటర్ మహ్మద్ మస్తాన్ వృత్తి రీత్యా పెయింటింగ్ వర్క్ చేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు ఇటీవల ఆయన అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నా. విషయం తెలుసుకున్న తోటి పెయింటర్ యూనియన్ నాయకులు మస్తాన్ కు రూ.20 వేలు ఆర్థిక సహాయం సంఘము తరుపున అందించారు. సహాయము అందజేసిన వారిలో అధ్యక్షుడు వస్పుల మహేష్, ఉపాధ్యక్షుడు మహేష్, కోశాధికారి పాతకోట వెంకటేష్, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ సయ్యద్, ధావ నందు, తోట జంగయ్య, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో భూసమస్యలు పరిష్కారం –చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 5) : ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు భూభారతితో పరిష్కారమవుతుందని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ అన్నారు. మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డికి సంబంధించిన సర్వే నెం.399, 397లో ఎకర 12గుంటల భూమి ఉంది. ఈ భూమిపై తన భార్య కోర్టులో కేసు వేసింది. కోర్టులో మోహన్‌రెడ్డికి తీర్పు అనుకూలంగా రావడంతో కొత్త పాస్‌బుక్ రాకపోవడంతో గతేడాది నుంచి తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నాడు. ఈ విషయం ఆర్డీవో చంద్రకళ దృష్టికి తీసుకెళ్లగా భూభారతి పోర్టల్ ద్వారా సమస్యను పరిష్కరించి మోహన్‌రెడ్డికి ఆర్డర్ కాపీ అందజేశారు. భూభారతి ద్వారా ఏళ్లనాటి భూసమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ఆర్డీవో తెలిపారు.

విద్యార్థులు చదువుతోపాటు

## సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొనాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరం. అని విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని. వారిలో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందని అని తెలిపారు. మండల విద్యాధికారి పాండు మాట్లాడుతూ. ఆటలు ,పాటలు విద్యార్థులలో ఉన్న ప్రతిభను బయటికి తీస్తాయని దానికి అనుగుణంగా వారు భవిష్యత్లో క్రిడల్లో రాణిచడానికి ఈ వేసవి శిబిరం ఎంతో ఉపయోగ కరంగాఉంటుందని ఆయన సూచించారు.అందరు విద్యార్థులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు,ఈరోజు శిక్షణా శిబిరానికి దాదాపు 60 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి పాల్గొనడం జరిగింది. ఇంకా విద్యార్థులు ఎవరైనా ఉంటే ఈ ఉచిత ఉచిత శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాధికారి పాండు వివిధ యాజమాన్యాల ప్రధానోపాధ్యాయుకు, ఉపాధ్యాయులకు విద్యార్థులు పాల్గొనేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ జాన్సన్ డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్, పి ఈ టి అజీమ్, సిఆర్పిలు షేక్ అహ్మద్, కిషన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భక్తిభావాలు, దైవచింతనలతోనే సమాజంలో శాంతి

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం బీరప్ప ఆలయం కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అతిథులకు కురువ సంప్రదాయం ప్రకారం గొంగళ్ళు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ తీగల అనితరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు నరేందర్, సీనియర్ నాయకులు కడంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాల నారాయణ రెడ్డి, ఎస్ బి పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నర్సిహ్మా, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మెండే కృష్ణ, సీనియర్ నాయకులు శేఖర్‌రెడ్డి , వడ్డే బాలయ్య, నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, గూడూరు మాజీ ఉపసర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా, కొత్తూరు యూత్ అధ్యక్షుడు శివశంకర్ , కురుమ సంఘం నాయకులు కడల శ్రీశైలం, ఎమ్మె మహేందర్, విజయ్, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సబితమ్మ పుట్టినరోజున అంగన్వాడి చిన్నారులకు పలకలు, పండ్లు పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 05):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వెంకటాపూర్ గ్రామంలో సబితా ఇంద్రా రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా సిల్వేరి సాంబశివ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి చిన్నారులకు పలకల పంపిణీ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సబితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె .శ్రీనివాస్ యాదవ్, కాల్వ గణేష్ ముదిరాజ్, రాళ్ల బండి కుమార్ గౌడ్, ఠాకూర్, సంజయ్ సింగ్, మహిపాల్ రెడ్డి, కోటేశ్వర్, భాస్కర్, సురేష్ యాదవ్, అంగన్వాడి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు లింగం యాదవ్



శంషాబాద్ మేజర్ న్యూస్ (మే 05) : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసన్న లింగం యాదవ్ కలుసుకుని పుష్పగుచ్చం సమర్పించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుని నిరంతరం ప్రజల కోసం ప్రకాశన్న పాటుపడాలని ఈ సందర్భంగా లింగం యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్, గుంటి ప్రవీణ్ కుమార్, శేఖర్ గుప్తా, గంధం రవీందర్, శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన



▶▶ సమస్యల పరిష్కారానికి సులభతరం

▶▶ సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు



కొందుర్గు, మేజర్ న్యూస్( మే 5) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న రెవెన్యూ సదస్సులకు విశేషంగా స్పందిస్తున్న రైతులు. సోమవారం తాహసిల్దార్ లు రమేష్ కుమార్, జగదీశ్వర్ ల అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్నగర్ ఆర్డీవో సరిత పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యేక భూభారతి రెవెన్యూ సదస్సులు మండల పరిధిలోని మహదేవ్ పూర్, రేగడిచిలక మర్రి గ్రామాలలో చేపట్టారు. ఈ సదస్సులో నాలుగు విభగాలుగా (1) సహాయ విభాగం, (2) సర్వే విభాగం. (3) రెవిన్యూ రికార్డుల విభాగాలు దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో భాగంగా మహాదేవ్ పూర్ గ్రామంలో 10 దరఖాస్తులకు గాను, అందులో 8 దరఖాస్తులకు నోటీసులు ఇచ్చారు. 2 దరఖాస్తులు తిరస్కరణ చేయబడ్డాయి. రెండు దరఖాస్తులకు సర్వే నెంబర్లు (మిస్సింగ్) తొలగింపు కొరకు, మరో రెండు దరఖాస్తులు పెండింగ్ మోటివేషన్, లేదా కోర్టు సంబంధిత దరఖాస్తులు, ఐదు దరఖాస్తులు వారసత్వ విరాసత్ కొరకు, రేగడి చిలుక మరి గ్రామంలో 36 దరఖాస్తులకు గాను 5 దరఖాస్తులు ఇందులో ఎనిమిది నోటీసులు, 25 దరఖాస్తులు తిరస్కరణ చేయడం జరిగింది. ఒక దరఖాస్తు సర్వే నెంబర్ ధ్రువీకరణకు గాను,11(ంఞఇటనీల్ఛట) అంగీకరణ దరఖాస్తులు విస్తీర్ణం కొరకు, ఇందులో ఒకటి దరఖాస్తు భూ వర్గీకరణ కొరకు, 4 దరఖాస్తులు పట్టాదారు పేరు మార్పు కొరకు, 4 దరఖాస్తు విరాసత్ కొరకు, ఒక దరఖాస్తు ఖీఅ కొరకు, ఇతరులు 15 దరఖాస్తులు చేసుకున్నారని తాహసిల్దారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మహేందర్ శ్రీనివాస్ రెడ్డి రాజు శ్రీనివాస్ సంతోష పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి పురుషోత్తం రెడ్డి జితేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శి లక్ష్మి గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# సబితమ్మ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

▶▶ దాదాపు 35 మంది స్వచ్ఛందంగా రక్తదానం ▶▶ సబిత జన్మదిన పురస్కరించుకొని కర్మన్ఘాట్ శ్రీ ధ్యానంజనేయ స్వామి దేవస్థానం వెదపండితుల ఆశీర్వచనం





బాలాపూర్ మేజరు న్యూస్(మే 05): మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే , రాష్ట్ర విద్యా శాఖ మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి జన్మదినం పుష్కరించుకొని కర్మన్ ఘాట్ శ్రీ ద్యానంజనేయ స్వామి దేవస్థాన వెదపండితుల ఆశీర్వచనంతో జన్మదిన వేడుకలు జరిగాయి. అమ్మ జన్మదిన సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఎస్ వై ఆర్ కన్వెన్షన్ హాల్ లో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కర్మన్ ఘాట్ శ్రీ ద్యానంజనేయ దేవస్థానం వెదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం అందజేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ ,16వ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్ , ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరంను యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి సందర్శించి తన రక్తాన్ని దానం చేసి తన అవౌదార్యాని చాటి శిబిరాన్ని ప్రారంభించారు. యువ నాయకుడు కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ..తన తల్లి జన్మదిన సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణదాతలుగా నిలిచే సేవ కార్యక్రమమైన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన కార్పొరేటర్లను అభినందించారు. దాదాపు 35 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ఆనందంగా ఉందని కొనియాడారు. రక్తదానం చేసిన వారికి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి , మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ , సినియర్ నాయకులు దయానంద్ ముదిరాజ్, దండు మహేందర్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబితమ్మకు శుభాకాంక్షల వెల్లువ

★మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కడ్తాల్ మాజీ జడ్పిటిసి, మాజీ సర్పంచ్



కడ్తాల్, మేజర్న్యూస్ (మే 05): మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పటోల్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం హైద్రాబాద్ సామ యాదవరెడ్డి గార్డెన్లో ఆడంబరంగా నిర్వహించడం జరిగిందని కడ్తాల్ మండల బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్యాదవ్తో కలిసి కడ్తాల్ మాజీ జడ్పిటిసి, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరైనట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితమ్మను శాలువాలతో ఘనంగా సత్కరించి పూలమొక్కలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నాయకులు చిగురింత శ్రీరామ్రెడ్డి, జయేందర్ ముదిరాజ్, అంబయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.



# బిజెపి కొత్తూర్ మున్సిపాలిటి నూతన అధ్యక్షులుగా రణధీర్గౌడ్



కొత్తూర్, మేజర్న్యూస్ (మే 05): కొత్తూర్ మున్సిపాలిటి బిజెపి నూతన అధ్యక్షులుగా అమడాపురం రణధీర్గౌడ్ నియ మితులయ్యాడు. ఈమేరకు రణధీర్గౌడ్కు బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్గౌడ్ నియా మకపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా మున్సిపాలిటి బిజెపి నూతన అధ్యక్షులు రణధీర్గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి పార్టీ నాయకులందరి సహకారంతో మున్సిపాలిటిలో బిజెపి బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు.తన నియామాకానికి సహకరించిన రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్, నేత నెల్లి శ్రీవర్ధన్రెడ్డి, బిజెపి షాద్నగర్ ఇంచార్జ్ అందె బాబయ్య, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్గౌడ్, మహబూబ్ నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అమడాపురం నర్సింహ్మాగౌడ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జనం మెచ్చిన నాయకురాలు సబితమ్మ: ఎస్.కె అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 05):జనం మెచ్చిన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి అని జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్ అన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైద్ పటేల్, మతిన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మెడల్ స్కూళ్లలో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ : ప్రిన్సిపల్ విష్ణుప్రియ



కందుకూరు, మేజర్న్యూస్ ( మే 05):మోడల్ స్కూళ్లలో 2025-26 సంవత్సరానికి గాను ఇంటర్ మీడియట్ ఆంగ్ల మాధ్యమం ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సులలో చేరడానికి ఈ నెల 5 తేది నుండి 20 వ తేది వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ విష్ణుప్రియ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రూపులో కేవలం 40 సీట్లు ఉంటాయని, అర్హత కలిగిన విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకుని ఎంపికైన విద్యార్థుల జాబితాను 26న వెబ్సెట్లో ఉంచుతామని 27 నుంచి 31 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. జూన్ 2 నుంచి తరగతులు ప్రారంభమవుతాయిని వెల్లడించారు.విద్యార్థులు హెటీటీపీ// 183.82.97.97 /ఎంఎస్టీజీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## సబితమ్మకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 05):మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు పలువురు నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్, కైసర్ బామ్, ఉస్కెమూరి నిరంజన్, లక్ష్మణ్ గౌడ్, జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులతో కలిసి సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల సంక్షేమం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మార్కెట్ చైర్మన్ యాట గీత నర్సింహ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 05) : రైతుల సంక్షేమం అభివృద్ధె ప్రభుత్వ లక్ష్యం మనీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ తెలిపారు,పట్టణంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వడ్లు అమ్మటానికి వచ్చిన రైతుల కోసం నేటి నుంచి బోజన వసతి మంచి నీళ్ళ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రె?తులు బోజనాలు చేస్తూ సంతొాషం వ్యక్తం చేస్తూ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నర్సింహ ముదిరాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొదటి సారి రైతుల కోసం బోజనాలు ఏర్పాటు చేసిన చైర్మన్ యాట గీతా నర్సింహ ముదిరాజ్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవీందర్, అజీమ్, రమేష్ గౌడ్, సంపత్, నరేష్ నాయక్, అంజయ్య గుప్తా, శ్యామసుందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయకులు గుర్రం కేశవులు, జగన్, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బిచ్చ నాయక్, ఇమ్రాన్ బాబా, మల్లయ్య, ఎగిరిశెట్టి సత్యం, ఖాదర్ బాలరాజ్, నారాయణ, నరేష్, నాసర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజెయంసి బిజెపి అధ్యక్షుడిగా కొండ మహేష్ యాదవ్ ఎన్నిక



గండిపేట్ మేజర్ న్యూస్ ( మే05)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడిగా కొండ మహేష్ యాదవ్ మరో మారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత కొంతకాలంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడి ఎన్నిక సందర్భంగా పార్టీ పెద్దలు కు తలనొప్పిగా మారింది. చివరకుపార్టీలోని పెద్దలు మరియు కార్యకర్తలు కొండ మహేష్ యాదవ్ అధ్యక్షుడిగా ఉంటే పార్టీ బలోపేతం అవుతుందని అధిష్టానానికి తెలియజేయడంతో. ఆయన ఎన్నిక సోమవారం పార్టీ పెద్దలు అధ్యక్షుడిగా ప్రకటించారు.

# పది ఫలితాల్లో సత్తాచాటిన శ్రీ చైతన్య పదవ తరగతి విద్యార్థులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 05): ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటడం సంతోషంగా ఉందని హైదర్‌షాకోట్‌లోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ అనీస్ సుల్తానా తెలిపారు. తమ విద్యార్థి శ్రేష్ట అత్యధికంగా 600 ల మార్కులకు 585 మార్కులు సాధించి గండిపేట్ మండలంలో ప్రథమ స్థానంలో నిలువడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 580పైన మార్కులు ఐదుగురు విద్యార్థులు సాధించారని, 500 లకు పైగా 114 మంది విద్యార్థులు సాధించినట్లు వివరించారు. అన్ని సబ్జెక్టులు కలిపి 13 మంది విద్యార్థులు 100/100 సాధించి అమీర్‌పేట జోన్‌లో మొదటి స్థానం సంపాదించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనీస్ సుల్తానా మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల శ్రమ ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిత, అమీర్‌పేట కోఆర్డినేటర్ సుగుణాకర్, అకాడమిక్ ప్రిన్సిపల్ రహీం, డీన్ వంశీధర్, ఐకాన్ ఇంచార్జ రాంప్రసాద్, సి బ్యాచ్ ఇంచార్జ రామ్‌చందర్, టెన్త్ ఇంచార్జీలు సంతోష్, కమల తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ఘనంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 05): రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ నిండు నూరే ళ్లు సంతోషంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్‌లు అన్నారు. సోమవార ం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఆదిత్య మల్టీ స్పెషాలిటీ క్లీనిక్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంపు, ఉచిత వైద్య శిభిరం, పేదలకు ఆహారం ప్యాకెట్లు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీలవాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీలవాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 05):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ నాయకుడు అంకం శ్రీనివాస్ నేత

## సబితాఇంద్రారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సత్యనారాయణ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 05) : మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకల్లో శంషాబాద్ మండలం బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ పాల్గొని కేకు కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండునూరేళ్లు ఆరోగ్యంతో నిరంతరం ప్రజల కోసం పాటుపడే మీలాంటి నాయకులు సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా వారు అన్నారు. రంగారెడ్డి జిల్లా డిసీసీబి డైరెక్టర్ బోర్కుంట సతీష్, శంషాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, చక్రధర్ రెడ్డి, చిన్నగ%శీ%డు రాజేందర్, గుంటి చరణ్, కొమ్ము గోపాల్, మహేష్ యాదవ్, లక్ష్మణ్ నాయక్,శ్రీశైలం యాదవ్, కృష్ణ పటేల్, రోళ్ల రమేష్, సాగర్, హనుమంతు,జిల్లా శ్రీను, గిరి, కిషోర్,సాయి, నవీన్, సత్తి,కమ్మ సాయి, ఆనంద్, సిద్దు,వీరేష్ వివిధ గ్రామాల గ్రామ అధ్యక్షులు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# దారిదోపిడి నిందితులకు రిమాండ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 5) : అడ్డామీది కూలీలను లక్ష్యంగా పెట్టుకుని దారిదోపిడిలకు పాల్పడుతున్న ఇద్దరు నింధితులను చేవెళ్ల పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు డిటెక్టివ్ సీఐ ఉపేందర్ తెలిపారు. వరంగల్ జిల్లా గూడూర్ మండలం చందుర్‌గూడెం గ్రామానికి చెందిన సంపాంగి శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన పిటాల వెంకటమల్లు అడ్డామీది కూలీలకు పని కల్పిస్తామని నమ్మిస్తూ దారిదోపిడిలకు పాల్పడుతున్నారు. చేవెళ్ల, నందిగామ, షాద్‌నగర్, నల్గొండ, వికారాబాద్, హుజుర్‌నగర్ వివిధ ప్రాంతాల్లో 3దోపిడిలు, 4స్నాచింగ్, 2ఆటోమొబైల్ దోపిడిలకు పాల్పడ్డారు.రాజేంద్రనగర్, శంషాబాద్, చేవెళ్ల క్రైం టీం బృందాలు గాలింపు చేపట్టి నేరస్తులను పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 05): మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 05): రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్‌లు ఎమ్మెల్యేనుకలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సంతోషి రాజిరెడ్డి, చంద్రశేఖర్, 16 వ వార్డు ఇంచార్జ టింకురెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రవికాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు దశరథ్, సందీప్ ముదిరాజ్, బీ.సురేష్, వెంకట్‌రెడ్డి, మహిళా కార్యకర్తలు కుమారి, సంధ్య, రాజశ్రీ అనిత తదితరులు పాల్గొన్నారు.

